సూర్య

బుధవారం27
డిసెంబర్ 2023
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఎస్సీ ఎస్టీ బీసీల ప్రత్యక్ష దైవం జగన్..

## - ఉపముఖ్యమంత్రి రాజన్న దొర...



**కొడవలూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కనిపించే దైవం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి రాజన్న దొర అన్నారు కొడవలూరు మండలం నార్త్ రాజ పాలెం లో మంగళవారం నిర్వహించిన సాధికారత బస్సు యాత్ర లో ఆయన పాల్గొన్నారు తొలుత ఎంపీ విజయసాయిరెడ్డి చేతుల మీదగా నూతనంగా డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి రావు తన సొంత నిధులతో 12 లక్షల రూపాయలతో నిర్మించిన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతూ మనకు ఆపద వచ్చిన అవసరం వచ్చిన అడిగిన తర్వాతే దేవుడు వరాలిస్తాడని అయితే అడగకుండానే వరాలిచ్చే ప్రత్యక్ష దైవం వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ముఖ్యంగా ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవానికి 25 లక్షల రూపాయలు విలువ చేసే చికిత్సను ఉచితంగా అందజేయడం నిజంగా గొప్ప వరమన్నారు ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎక్కువ శాతం రాజకీయ అభివృద్ధిని కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో కూడా ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకే అవకాశం కల్పించడం జరిగిందన్నారు అలాగే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఎం నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఒక్క గిరిజనులకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశారు అలాంటివారు రానున్న ఎన్నికల్లో హామీలు ఇవ్వడం ఎస్సీ ఎస్టీ బీసీలను మోసం చేసి చేయడం జరుగుతుందని గుర్తు చేశారు దీనిని దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు చంద్రబాబు ఆయన పుత్రుడు లోకేష్ ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఒక్కటిగా జతయి జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు ఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందని గత ప్రభుత్వంలో చంద్రబాబు కేవలం 80000 మందికి ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు అలాగే గత ప్రభుత్వంలో చంద్రబాబు రైతులకు రుణమాఫీ చేస్తారని అబద్ధపు వాగ్దానాలు చేసే అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను మోసగించిన వ్యక్తిని గుర్తు చేశారు అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 3 లక్షల కోట్లతో పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి సినీ నటుడు ఆలీ

మిగతా 2లో

# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

## - అట్టహాసంగా క్రీడా పోటీలు ప్రారంభం

## - మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** గ్రామ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించేందుకు 'ఆడుదాం ఆంధ్రా 'కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో మంగళవారం ఉదయం "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, ఇంచార్జీ జిల్లా కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి, జాతీయ జెండాను, శాప్ క్రీడా జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, క్రీడాకారులచే ప్రతిజ్ఞ చేయించి, క్రీడాకారుల నుండి క్రీడా వందనాన్ని స్వీకరించారు. ఈ సంధర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు క్రీడాకారులకు పండుగ రోజని, రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏ రాష్ట్రంలో జరగని విధంగా గ్రామ స్థాయి నుండి

మిగతా 2లో

2లో

# చంద్రబాబుతో పెళ్లి బిజెపి వాళ్ళతో శోభనం



- పవన్ కళ్యాణ్ పరిస్థితిపై ప్రసన్న వ్యంగ్యాస్త్రాలు.

# 21వ డివిజన్లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల

## డివిజన్ అభివృద్ధికి రూ.1.20 కోట్లు నిధులు మంజూరు : ఎంపీ ఆదాల



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో మంగళవారం కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, జేసీఎస్ మండల కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలోను అమలు కావడం లేదని, ఆ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు సకాలంలో చేరాలన్న మంచి సంకల్పంతో వాలంటీర్ వ్యవస్థను తీసుకొని

మిగతా 2లో

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



లక్షలాధి మంది యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, ఈ రోజు గుంటూరు జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు క్రీడా స్ఫూర్తిని వెలిగించాలన్న ఉద్దేశ్యంతో యువతను మరింత ఉత్సాహంగా, ఉల్లాసంగా ముందుకు నడిపించాలన్న లక్ష్యంతో ఈ రోజు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో లక్షలాధి మంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటెందుకు తోడ్పడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విశేష ప్రతిభ కలిగి ఉండి మట్టిలో మాణిక్యాలుగా మిగిలిపోతున్న క్రీడాకారులను గుర్తించి వారిలో క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో గ్రామ స్థాయి నుండి మండల, నియోజక వర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఆడుదాం ఆంధ్రా వంటి వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమంలో రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయి క్రీడా విజేతలను పరిచయం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొక్కుబడిగా కాకుండా క్రీడాకారుల్లో నిజమైన క్రీడా స్ఫూర్తిని తీసుకు వచ్చే లక్ష్యంతో సచివాలయ స్థాయి వార్డు సభ్యుల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా, సచివాలయ సిబ్బంది నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దాకా అధికారులను, ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. అందులో బాగంగా నెల్లూరు మున్సిపల్ కమీషనర్ ఆద్వర్యంలో ఈ రోజు ఏ.సి సుబ్బారెడ్డి స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి సారధ్యంలో ఏదైతే ఆచరిస్తుందో దేశం అనుసరించే స్థాయికి ఈ రోజు మన పరిపాలన, పరిపాలనా విధానం ఎదగడం జరిగిందని మంత్రి అన్నారు. అందులో భాగంగా ఆడుదాం ఆంధ్రా కూడా రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది జాతీయ స్థాయిలో అనేక రాష్ట్రాలో మన బాటలో పయనించే అవకాశం వుందనీ, కాబట్టి క్రీడా స్ఫూర్తిని, క్రీడా ప్రతిభను చాటిచెప్పేలా క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనాలని మంత్రి తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొను క్రీడాకారులు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్నీ సదుపాయాలు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన మేరకు విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభను కనుబరిచి మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రూపొందిచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్ , కబడీ, ఖోఖో , బ్యాట్మింటన్ వంటి 5 అంశాల్లో క్రీడలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ క్రీడలవలన యువతలోని క్రీడా ప్రతిభను గుర్తించడంతో పాటు వారికి సర్టిఫికెట్స్, నగదు పురస్కారాలు అందచేయడం జరుగుతుందన్నారు. ప్రతి క్రీడాకారులు ఈ క్రీడా పోటీలలో పాల్గొని క్రీడలో రాణించి ప్రతిభను చాటాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి, వారిని ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు దూరదృష్టితో చేసిన ఆలోచనే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన రాష్ట్ర , జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను పరిచయం చేయడం ఎంతో సంతోషదాయకమని, వారి స్పూర్తితో పిల్లలు క్రీడల్లో రాణించే అవకాశం వుందన్నారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శమైన ఆలోచనతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీల వలన విద్యార్థుల్లో పోటీతత్వం, క్రీడా స్పూర్తి పెరుగుతుందన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ఈ క్రీడా పోటీల్లో భాగస్వాములు కావాలన్నారు.

అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి క్రికెట్ ఆటను ఆడి ప్రారంభించడం జరిగింది, అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సెల్ఫి పాయింట్ వద్ద క్రికెట్ బ్యాట్ తో సెల్ఫి దిగారు. అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి, క్రీడాకారులకు క్రీడా కిట్లను అందచేశారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్, నెల్లూరు మార్కెటింగ్ ఛైర్మన్ కోటేశ్వర రెడ్డి, విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి, అడుదాం ఆంధ్ర డిస్ట్రిక్ట్ అంబాసడర్స్ తులసి, మహేష్ బాబు, పి. సురేష్, చాట్ల అక్షయ మహదేవ్, పలువురు కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పెద్దఎత్తున క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో పెళ్లి బిజెపి వాళ్ళతో శోభనం



**కొడవలూరు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వ్యంగస్త్రాలను సంధించాడు మండలంలోని నార్త్ రాజుపాలెంలో మంగళవారం జరిగిన సాధికారత బస్సు యాత్రలో భాగంగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో తాలుకట్టించుకుంటాడని తెలంగాణలో బిజెపి వాళ్ళతో శోభనం చేయించుకుంటాడని ఆరోపించాడు పవన్ కళ్యాణ్ పరిస్థితి ఇలా ఉంటే ఆయన సొంత పార్టీ వాళ్లే నమ్మడం లేదని గుర్తు చేశారు ఎన్నికల దగ్గరపడటంతో పచ్చ చొక్కా వేసుకున్న కొందరు వ్యక్తులు ప్రజల దగ్గరకు వస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని తెలిపారు గతంలో కూడా అలాంటి వాళ్ళ మాటలు విని ప్రజలు మోసపోయారని గుర్తు చేశారు మరోసారి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ వైపు నడిపించాలంటే మనందరం కలిసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకునే విధంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం కోవూరు ఇందుకూరుపేట కొడవలూరు విడవలూరు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ బీసీల ప్రత్యక్ష దైవం జగన్..

మాట్లాడుతూ సినీ రంగానికి పెద్ద పీట వేసిన వ్యక్తి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నాడు ఆయన కంటే ఎక్కువగా ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తూ అందరి అవసరాలను తీరుస్తున్నారని తెలిపారు రానున్న ఎన్నికల్లో కోవూరు నుంచి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో విజయం అందచేయాలని ప్రజలను కోరారు అంతేకాకుండా మంత్రి చేసుకునే బాధ్యత కూడా కోవూరు నియోజకవర్గ ప్రజల పైన మాత్రమే ఉందని తెలిపారు అనంతరం మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు పెద్దపీట వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు అందుకు నేనే నిదర్శనం అన్నారు బీసీనైన తనకు మంత్రి పదవి ఇచ్చి తన క్యాబినెట్లో చోటు కల్పించాలని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో కోవూరు నుంచి ప్రసన్నకుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నెల్లూరు వైఎస్ఆర్సిపి అడ్డా అని ఇక్కడ పదికి పది స్థానాలు సాధించి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇస్తామని గుర్తించారు అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ను ప్రారంభించుకున్నారు.


ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి జడ్పీ చైర్మన్ అరుణమ్మ మేయర్ స్రవంతి డీసీఎంఎస్ చైర్మన్ వీరు చలపతిరావు , వైఎస్ఆర్సిపి కోవూరు నియోజ కవర్గ యువజన విభాగ అధ్యక్షుడు రజత్ కుమార్ రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల

వచ్చి ముఖ్యమంత్రి ప్రజారంజక పరిపాలన అందిస్తున్నారని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. గతంలో అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్ తీసుకోవాలంటే రోజుల తరబడి సమయం పట్టేదని, కానీ ఇప్పుడు తెల్లవారక ముందే వాలంటీరు ఇంటికి వచ్చి గుడ్ మార్నింగ్ చెప్పి అవ్వదాతలకు నేరుగా పింఛను అందించి పోతున్నారని ఆ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఇప్పటివరకు గడచిన ఎనిమిది నెలల కాలంలో 21వ డివిజన్ అభివృద్ధి పనులకు రూ. 1.80 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఈ డివిజన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూ. 1.20 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇంకా అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకొని డివిజన్లకు రూ.20 నుండి 30 లక్షల వరకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు

. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి, విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, 21 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు రాజారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సాయి, గురుస్వామి, చంద్రశేఖర్, మధు, కృష్ణమోహన్ రెడ్డి, వెంకటరత్నం, మాల్యాద్రి, రవి ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాస్, యేసు నాయుడు, జిల్లా యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, మూలె విజయభాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, దువ్వూరు భాస్కర్ రెడ్డి,తాళ్లూరి సురేష్ బాబు, రొంపిచర్ల సుబ్బారెడ్డి, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పొట్లూరు జయవర్ధన్, సిహెచ్ సూరిబాబు, పుల్లూరు చంద్రమౌళి, మాదా బాబు, మైపాడు అల్లా బక్షు, తాటిపర్తి వెంకటేశ్వర్లు, ముత్తంగి రామయ్య, రసూల్, కొండేటి నరసింహారావు, బెల్లంకొండ వెంకయ్య, జాకీర్, ఖాదర్ మస్తాన్, జిమ్ వంశీ, డౌని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడలు చూసే వారేలేరు



**కొండాపురం మేజర్ న్యూస్** నేడు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలను చూసే వారే లేకుండా పోయారు. రాష్ట్రంలో వివిధ విభాగాల ఉద్యోగులు తమ అవస్థలు చెప్పుకునేందుకు నిరసన దీక్ష లు చేపట్టి రోజులు గడుస్తున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చీమకుట్టినట్లు లేకపోవడం దారుణం. అంగన్వాడీలు జీతాలు పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తాం అంటూ ఎన్నికల ప్రచారంలో ధిరాలు పలికిన ఆయన నేడు వారివైపు కన్నెత్తి చూడలేదు. పైగా సచివాలయం ఉద్యోగుల ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో కార్యకర్తలు తిరుగుబాటు బావుటా ఎగురవేసిన దృశ్యాలు చూసాం. మరోపక్క ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని వాలెంటిరు వ్యవస్థను తీసుకొచ్చారు. వారు కూడా సమ్మె ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. వ్యవస్థల నిర్వీర్యం చేసి, రైతుల సమస్యలను తెలుసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన , రాష్ట్రానికి కాపిటల్ లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది. వీరి బాధలను పక్కన పెట్టి ఆడుదాం ఆంధ్రా అంటూ ఆటలు మొదలు పెట్టారు. ఆ కార్యక్రమం అక్కడ చూసిన అట్టర్ ప్లాప్ అవడం కానిస్తుంది. ఆటలను చూసే వారుకూడా రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని అధికారుల మీద తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. టిడిపి అధికారం లోనే రాష్ట్ర ప్రజలకు, అధికారులకు న్యాయం జరుగుతుంది. నిరుద్యోగ యువతకు భవిష్యత్తు ఉంటుంది. జగన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిడిపి అధికారాన్ని కోరుకుంటున్నారు. చంద్రన్న తోనే మన భవితని అందరూ గుర్తించాలి.

## ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కు ......సి ఎస్ ఆర్ ఇంపాక్ట్ అవార్డు.

**ముత్తుకూరు డిసెంబర్ 26 ( మేజర్ న్యూస్)** స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కు అత్యుత్తమ సి ఎస్ ఆర్ ఇంపాక్ట్ అవార్డు లభించింది. మంగళవారం అవార్డు వచ్చినట్లు ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు తెలిపారు బెంగళూరు కేంద్రంగా జరిగిన ఓ కార్యక్రమంలో యు బి ఎస్ ఫోరమ్స్ సంస్థ అవార్డును అందజేసింది. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న సందర్భంలో ది అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు అనేక చర్యలు తీసుకుంటూ కాలుష్యాన్ని నిర్మూలిస్తూ డీ కార్బనైజేషన్ అమలు చేస్తూ పర్యావరణ పరిరక్షణ అనుకూలతను యు బి ఎస్ పోరమ్స్ గుర్తించింది. చుట్టుపక్కల గ్రామాల్లో సోలార్ వీధిలైట్లు, సోలార్ రూప్ టాప్ సిస్టమ్స్ , చెట్ల పెంపకం లాంటి అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ నిర్వహిస్తుంది . అవార్డు రాకతో ప్రాజెక్ట్ సి ఈ ఓ రాఘవ్ త్రివేది సి ఎస్ ఆర్ బృందాన్ని అభినందించినారు. ఎంపిక చేసిన రంగాల్లో కమ్యూనిటీ అభివృద్ధికి వివిధ ప్రణాళికలు సిద్ధం చేస్తూ అమలు చేస్తామన్న విషయాన్ని సీఈఓ గుర్తు చేశారు. సిఎస్ఆర్ లో భాగంగా విద్య, వైద్యం , నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధితో పాటు కర్బన ఉద్గారాలు తగ్గింపు శిక్షణతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే విషయంలో ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తూ విశేషంగా కృషి చేస్తుందని సీఈఓ అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సోలార్ రూప్ టాప్ సిస్టమ్స్ ఏర్పాటు, మత్స్యకార గ్రామమైన నేలటూరు పాలెం లో సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా జిల్లాలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, డీకే డబ్ల్యూ కళాశాల, పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లాంటి ప్రభుత్వ సముదాయాల్లో పర్యావరణ పరిరక్షణ నిమిత్తం సంవత్సరం కాలంలోనే సుమారు24000మొక్కలు నాటారు.

# బంగారు భవితకు.. క్రీడలు ఎంతో అవసరం...



### స్పెషల్ ఆఫీసర్..మహేశ్వరుడు... తాసిల్దార్ నాగరాజు... వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి..

**సంగం. మేజర్ న్యూస్.** బంగారు భవితకు క్రీడలు ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాము లై ఉత్తమముగా రాణించే అత్యున్నత శిఖరాలకు చేరాలనిస్పెషల్ ఆఫీసర్.మహేశ్వరుడు, తాసిల్దార్ నాగరాజు, మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం మండలంలోనీ పలు ఉన్నత పాఠశాల మైదానాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. కొరిమెర్ల ఉన్నత పాఠశాల మైదానంలో స్పెషలాఫీసర్ మహేశ్వరుడు, తహసిల్దార్ నాగరాజు, వైసిపి నాయకులు రఘునాథరెడ్డి లు క్రీడా పోటీలు ప్రారంభించారు.ముందుగా ప్లెడ్జ్,జాతీయ గీతం ఆలపించారు.అనంతరం క్రీడాకారులకు పలు సూచనలు చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన క్రికెట్ టీం లు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఏ విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అదేవిధంగా అభివృద్ధి చేస్తున్నారని ప్రతి విద్యార్థి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారి తల్లిదండ్రులు కూడా సహకారం అందించాలని, ప్రతి సంవత్సరం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని తెలియజేశారు. విద్యార్థులు అన్నింట అభివృద్ధి సాధించాలంటే నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశారని, డిజిటల్ విద్యను వారికి అందజేశారని,ఇంగ్లీషు బోధన, విదేశీ విద్య, వసతి దీవెన, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. మండల పరిధిలోని తరుణవాయి జడ్పీ హైస్కూల్లో మాజీ జడ్పిటిసి తుంగా ఇందూధర్ రెడ్డి క్రీడా పోటీలను ప్రారంభించారు. అన్నా రెడ్డిపాలెం జడ్పీ హైస్కూల్లో ఎంపీడీవో గోపి క్రీడా పోటీలు ప్రారంభించారు.యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుంచి యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తూ క్రీడా స్ఫూర్తిని నింపడం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి ,మల్లికార్జున, వైసిపి యువజన అధ్యక్షుడు ఊటుకూరు జనార్దన్ రెడ్డి,ఎందాసి మహేష్,ఎంఈఓ లు జానకిరామ్ ,మల్లయ్య హెడ్మాస్టర్లు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు నాటారి దుర్మరణం.

### బలిజ పాలెం గ్రామంలో విషాదకర సంఘటన.

**ముత్తుకూరు, డిసెంబర్ 26 ( మేజర్ న్యూస్)** విద్యుత్ షాక్ తో రైతు దుర్మరణం చెందిన సంఘటన ముత్తుకూరు మండలంలో జరిగింది. ముత్తుకూరు గ్రామపంచాయతీ బలిజ పాలెం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ గ్రామానికి చెందిన రైతు నాటారి నాంచారులు(26) మాగాణి పొలంలో ట్రాక్టర్ తో దుక్కి దున్నుతూ ఉండగా పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి ట్రాక్టర్కు విద్యుత్ సరఫరా అయింది. కరెంటు వైర్లకు ట్రాక్టర్ పొగ గొట్టం తగిలి వైర్లు తెగిపోవడం జరిగింది. దీంతో మృతుడు నాటారి ట్రాక్టర్ దిగి తెగిన కరెంటు వైర్ ను పట్టుకోగా సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. చుట్టుపక్కల రైతులు



ఈ సంఘటన చూసి మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. మృతుడుకు వివాహం కాలేదు. రెవిన్యూ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేసి మృతుడు వివరాలు నమోదు చేశారు.

# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ..



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో నెల్లూరుకు చెందిన రావూరు చంద్రాచారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 51 మంది పేదలకు సంస్థ ప్రతినిధులు అల్లం రమణయ్య, పెళ్లూరు కోటేశ్వరరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లం రమణయ్య మాట్లాడుతూ దాతల దాతృత్వంతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా చంద్రాచారి సహకారంతో ఈరోజు 51 మంది అరుంధతీయవాడకు చెందిన పేదలకు దుప్పట్లను పంచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామసేన అధ్యక్షులు కొడవలూరు హరీష్ రెడ్డి, తుమ్మ కిషోర్, ఆవుల సుబ్బయ్య, పన్నగ సాయి, వెంపులూరు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు పొలాల్లో ఆగని సోలార్ దొంగతనాలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలోని పలు ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు, సోలార్ ప్యానెల్లు, మరియు విధ్యుత్ వైర్లు యదేచ్ఛగా చోరీలకు గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు.గత కొద్ది కాలంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యవసాయ పొలాల్లో ఈ తరహా దొంగతనాలు జరిగిన ఘటనలు అనేకంగా



ఉన్నాయి. కనుక అధికారులు తగు చర్యలు తీసుకుని వ్యవసాయ పొలాల్లో చోరీలకు పాల్పడే దుండగులను గుర్తించి, వారి అట కట్టించి, దొంగతనాలకు కళ్లెం వేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## వైసిపి పార్టీకి అధినాయకుడు ఒక్కడే వైయస్ జగన్మోహన్ రెడ్డి. విజయసాయిరెడ్డి వ్యాఖ్య

### సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిని త్వరగా ప్రకటించండి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డిని కోరిన కామిరెడ్డి రాజారెడ్డి.





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా గూడూరు సర్కిల్ వద్ద వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విజయసాయి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి విజయసాయిరెడ్డిని సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన విజయసాయిరెడ్డి తో మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్యను ప్రకటించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారు. దీనివల్ల పార్టీలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన వివరించారు. నియోజకవర్గంలో ప్రతి గడప తాకిన వ్యక్తి. ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలవగల సమర్ధుడు. ఎక్కడ అవినీతికి తావు లేకుండా వైసిపి జెండా నే నమ్ముకుని జగనన్న ఆశయాలే శ్రీరామరక్ష అంటూ విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి సంజీవయ్య అని ఇలాంటి వ్యక్తికి తప్పకుండా టికెట్టు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన వివరించారు. అనంతరం విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో నాయకుల మధ్య చిన్నచిన్న విభేదాలు ఉన్నాయి అన్న సంగతే తెలిసిందే కానీ తిరుపతిలో మీటింగ్ జరిగినప్పుడు నేను అందరికీ ఒకటే చెప్పాను. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి చట్టాన్ని ఏ ఒక్క వ్యక్తి చేతుల్లోకి తీసుకోవటం చట్ట రిత్యా నేరం. విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడం మంచి పద్ధతి కాదని చెప్పినప్పటికీ కొంతమంది ఒకరిపై మరొకరు దూషణలతో చెలరేగిపోతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నేను వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ ని కావచ్చు కానీ మన పార్టీ అధినాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన నిర్ణయమే మనందరి శిరోధాయమని . ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచే విధంగా సాగాలని ఎవరైనా పార్టీ విధి విధానాలు తప్పితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన వివరించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి నిర్ణయిస్తారని మీరు ఆశించినట్లే జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయసాయి రెడ్డిని గూడూరులో ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి. మర్యాద పూర్వ కంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు. నెల్లూరు జిల్లా ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి. నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి. నాయుడుపేట రూరల్ సచివాలయ కన్వీనర్ చదలవాడ కుమార్. సంజీవన్న యువసేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి. నాయుడుపేట మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంజీవన్న అభిమానులు భారీగా పాల్గొని. కిలివేటి సంజీవన్నకే టికెట్టు కారారు చేయాలి అంటూ గూడూరు సర్కిల్ దద్దరిల్లేలా విజయసాయిరెడ్డికి విజ్ఞప్తి చేశారు

## క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్నదే జగనన్న లక్ష్యం.







### ఆడుదాం ఆంధ్ర క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ గతంలో ప్రతి పాఠశాలలోనూ తరగతులు ముగిశాక గంటపాటు పిల్లలు క్రీడలు ఆడే వారన్నారు. అయితే గత దశాబ్దంగా విద్యార్థులు చదువుకే పరిమితం కావడం వల్ల క్రీడల్లో ఆసక్తి తగ్గిందన్నారు. ఎందుకు ప్రధాన కారణం పిల్లలకు సరియైన అవకాశాలు లేకపోవడం మరియు ర్యాంకుల కోసం పాఠశాలల మరియు తల్లిదండ్రుల ఒత్తిడి కారణమని గమనించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల్లో,యువతలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో బాగానే గ్రామ వాలంటీర్ల ద్వారా ఇప్పటికే పలువురు క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నట్టు ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే క్రీడలను సచివాలయ,మండల, నియోజకవర్గ స్థాయి,జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి వంటి వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. క్రీడా పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో,వాలీబాల్,బ్యాట్మెంటన్,క్రికెట్ వంటి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. అందువల్ల విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. క్రీడల్లో యువతీ యువకులు పాల్గొనడం వల్ల వారిలో శారీరిక దారుణ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. క్రీడాకారులు దీన్ని దృష్టిలో ఉంచుకుని వారి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. దీంతోపాటు ఆటల్లో క్రీడాకారులు వారి సత్తాను సాటి మండలానికి, మరియు సూళ్లూరుపేట నియోజకవర్గానికి గుర్తింపు తేవాలని ఆయన పిలుపునిచ్చారు. మండలానికి సంబంధించిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలన్నారు. ఇందుకు తగ్గట్టు పాఠశాలలోనే పీఈటి మాస్టర్లు క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచడానికి తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. ఇతర జిల్లాల క్రీడాకారులతో పోటీపడే విధంగా మన క్రీడాకారులు వారి వారి నైపుణ్యాలను ప్రదర్శించాలని కోరారు. అనంతరం క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా క్రికెట్ క్రీడాకారులను పలకరించి కరచాలనం చేశారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. కాగా తొలి రోజు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నాయుడుపేట పట్టణంలోని ఆరు సచివాలయాల పరిధికి సంబంధించి క్రికెట్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి పట్టణ అధ్యక్షుడు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ఎంపీపీ కే ధనలక్ష్మి, ధారా రవి, షబ్బీర్, చదలవాడ కుమార్, భావన్ మొదలగు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది,పలువురు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు జీతాలు పెంచేదాకా సమ్మె ఆగదు.



నాయుడుపేట

**(మేజర్ న్యూస్):** నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు సమ్మె మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా కార్యదర్శి వాణిశ్రీ మాట్లాడుతూ 15 రోజుల నుండి అంగన్వాడీలు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ తదితర సమస్యల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలను కొంతమంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని, ఇది సమస్యను పరిష్కరించే పద్ధతి కాదని, అంగన్వాడీలకు జీతం పెంచడానికి డబ్బులు లేవు అంటున్న జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం లో ఆయన ఉండానికి గెస్ట్ హౌస్ 500 కోట్లకు పైబడి ఖర్చు పెట్టారని, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పేరుతో 20 కోట్లు ఆదాని శిరిడి సాయి కంపెనీ వారికి పంచి పెడుతున్నారు కానీ అంగన్వాడీలకు ఆ జీతం పెంచడానికి డబ్బుల్లేవు అంటున్నారని విమర్శించారు. జీతం పెరిగే వరకు పోరాడుతామని, ఎన్ని రోజులు సమ్మె జరిగితే రోజుకు 1000 రూపాయల చొప్పున ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి రాష్ట్ర కోశాధికారి రాజేశ్వరమ్మ, సిఐటియు కార్యదర్శి శివకవి ముకుందా, ప్రాజెక్టు కార్యదర్శి ఎం శ్యామలమ్మ, అధ్యక్షులు కళావతి, రూప, మేరీ, ప్రమీల, పెంచలమ్మ విజయ, జానకమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ క్రీడాభివృద్దే జగనన్న లక్ష్యం : ఎంపీపీ తూమాటి

**చేజర్ల, మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయిలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఆడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చేజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు చేజర్లలో మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. మండలంలో గుర్తించిన క్రీడాకారులను 5 రకాల క్రీడా పోటిల్లో పాల్గొనేలా వారిని నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి



క్రీడాకారులుగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యస్ కె కరిముల్లా, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ పూనూరు గంగాధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు అంద్రా వెంకట రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి రామయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది,ఉపసర్పంచ్ ఉడత పుల్లయ్య,ఆనంద్ రెడ్డి, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు అమలుకాని ముఖ్యమంత్రి హామీలు -నిరవధికసమ్మె ప్రారంభ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, పాలనాపగ్గాలు చేబట్టాక ఇచ్చిన హామీలు అమలుకునోచుకోలేదని, ఎన్నిదపాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిస్టానం నిర్ణయించిందని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి జి.నాగేంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా మంగళవారం వారు విధులకు హాజరుకాకుండా ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు, సిపిఎం, తెలుగుదేశం నాయకులు, మున్సిపల్ కార్మికసంఘ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు 10పైసలు కూడా చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతుండగా పారిశుధ్యకార్మికులకు వేతనం 18వేలుగా పెంచారని, ఇతర విభాగాల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపెంపు వర్తించేదిలేదన్నారని, వారి అవస్థలు పట్టవా అని ప్రశ్నించారు. కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.శివప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, జిల్లాకౌలురైతుల సంఘ ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సంయుక్తకిసాన్‌మోర్చా సమావేశం ల్యాండ్‌టైటిల్‌యాక్ట్‌కు వ్యతిరేక కార్యాచరణ

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరులోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం మండల సంయుక్తకిసాన్‌మోర్చా సమావేశం మండల రైతుసంఘ కార్యదర్శి లక్కుకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ట్యాండ్‌టైటిల్‌యాక్ట్2022ను వ్యతిరేకిస్తూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, తెలుగురైతుసంఘం, సిఐటియు కౌలురైతుసంఘం, న్యాయవాదుల సంఘం తదితర ప్రజాసంఘాలతో ఈసమావేశం నిర్వహించి ల్యాండ్‌టైటిల్‌యాక్ట్ వలన కలిగెడి అనర్థాలను గురించి చర్చించి ఈయాక్ట్‌కు వ్యతరేకంగా పోరాటాలు చేయాలని, రైతులకు అవగాహన కల్పించి సమన్వయపరచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈనెల30వతేదీన ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండునుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించతలపెట్టారు. ఈ ర్యాలీకి అధికసంఖ్యంలో రైతులు హాజరుకావాలని కిసాన్‌మోర్చా కన్వీనర్ ,న్యాయవాది కె.వి.శేషారెడ్డి కోరారు. ఈసమావేశంలో తెలుగుదేశంకు చెందిన నాయకులు చంద్రా వెంకటసుబ్బానాయుడు, తుమ్మల చంద్రారెడ్డి, సుంకరపెంచలచౌదరి,పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ అధ్యక్ష,కార్యదర్శులు లక్కు కృష్ణప్రసాద్, పాపిశెట్టి కృష్ణమోహన్, కౌలురైతుసంఘ జిల్లా నాయకుడు లక్ష్మీపతి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, రైతు ప్రతినిధి బట్రెడ్డి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల ఉద్యమాలను అణచివేయడం దుర్మార్గం





## కొనసాగుతున్న సమ్మె ప్లేట్లు, గరిటెల సవ్వడితో నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల ఉద్యమాలను అణచివేసే చర్యలు దుర్మార్గమని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుచేయకపోవడం అత్యంత విచారకరమని సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శించి ప్రభుత్వ వైఖరిపట్ల ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం ఈనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు మంగళవారానికి 15వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా మంగళవారం ప్లేట్లు, గరిటెల శబ్ధంచేస్తూ వినూత్న నిరసన తెలిపారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న ఆశాకార్యకర్తల సంఘ నాయకులు రమణమ్మ, అనిత, సుజాత తదితరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోలేదని, సుప్రీమ్‌కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటి అమలు చేయడం లేదని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్నా అంగన్‌వాడీలు కనీసవేతనాలకు నోచుకోవడం లేదని, ఎన్నిదపాలు ఆందోళనలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదని, దాంతో అనివార్యమై నిరవధిక సమ్మెకు దిగాల్సివచ్చిందని వారు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తదితరాల దృష్ట్యా తమకు కనీసవేతనాలివ్వాలని పదేపదే వారు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణాకన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉంటూ మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏబిల్లులు తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలను,క్రీడలు బహుళ ప్రయోజనకరం -ఆర్డీవో మధులత





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆటలు,క్రీడలు విద్యార్థులకు, యువతకు బహుళప్రయోజకరమని, అందరూ ప్రోత్సహించడం అవసరమని ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత పేర్కొన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో, స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌జె కళాశాలలో మంగళవారం ఆడుదాంఆంధ్రా క్రీడాపోటీలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మధులత ప్రసంగిస్తూ ఆటలు,క్రీడలు యువతలో,విద్యార్థుల్లో పోటీతత్వం పెంచుతాయని, ఆరోగ్యం, దేహదారుఢ్యం, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, మానశికప్రశాంతత చేకూరుస్తాయని, దాంతోపాటు క్రీడలు,ఆటల్లో ప్రావీణ్యత పొందితే ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల్లో ప్రాధాన్యత లభిస్తుందని మధులత పేర్కొన్నారు. సమాజంలో అందరూ తమవంతుగా క్రీడలను ప్రోత్సహించాలని విద్యార్థులు, యువత ఆసక్తిచూపి ప్రావీణ్యత సాధించాలని ఆర్డీవో సూచించారు. అతిథిగా హాజరైన ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి మెంబర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య మాట్లాడుతూ యువత, విద్యార్థులు ఆటలు,క్రీడలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పట్టుదలగా ప్రావీణ్యత సాధించాలని, తద్వారా బహుళప్రయోజనం పొందాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రత్యేకదృష్టి సారించి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడుదాంఆంధ్రా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనిర్ణయించారన్నారు. ఆత్మకూరులో తరచూ జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు నిర్వహించడం, నేడు ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషదాయకమని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు కూడా క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు,పోటీలు నిర్వహించేలా చేస్తున్నారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి,మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, కొప్పోలు వెంకటేశ్వర్లు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, ఆత్మకూరు డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు తుమ్మల గంగాధర్‌రెడ్డి, మెజీబ్, సయ్యద్ జమీర్‌బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, పిడి తిరుపతయ్య, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు భవితకు క్రీడలు ఎంతో అవసరం ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి





**వింజమూరు మేజర్ న్యూస్** క్రీడాకారుల బంగారు భవితకు క్రీడలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు ఆడుదాం ఆంధ్ర క్రీడలో భాగ స్వాములై ఉత్తమంగా రాణించాలని అత్యున్న శిఖరాల్లో చేరాలని ఉదయగిరి వైసీపీ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తాసిల్దార్ చొప్పా రవీంద్రబాబు మండల వైసీపీ కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి లు పేర్కొన్నారు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు ముందుగా సమన్వయకర్త కుమారుడు అభినయ రెడ్డి క్రికెట్ బ్యాట్ ను ఆవిష్కరించారు అనంతరం క్రీడా మైదానంలో రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు తదుపరి క్రీడాకారులకు పలు సూచనలను చేసి వారిని పరిచయం చేసుకున్నారు పలు ప్రాంతాల నుండి వచ్చిన క్రికెట్ మరియు వాలీబాల్ టీం లు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు ప్రారంభంలో క్రీడాకారులతో సరదాగా ఆటలాడారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఏ విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యుత్త మ ప్రాధాన్యత ఇస్తున్నారని అదేవిధంగా కేడాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు అందులో భాగంగా ప్రతి విద్యార్థి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేవిధంగా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారి తల్లిదండ్రులు సహాయం కూడా అవసరమన్నారు ప్రతి సంవత్సరం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు ప్రస్తుతం ఈ మైదానంలో ఆడే నియోజకవర్గ క్రీడాకారులకు అందజేసే నగదు బహుమతి తో పాటు అదనంగా అవసరమైన సహాయాన్ని అందిస్తానని తెలిపారు విద్యార్థులు అన్నింట అభివృద్ధి సాధించాలని నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశారని డిజిటల్ విద్యను వారికి అందజేశారని ఇంగ్లీష్ బోధన విదేశీ విద్య తదితర కార్యక్రమాల ద్వారా విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు గ్రామీణ స్థాయి నుంచి యువతలో క్రీడా నైపుణ్యం వెలుగుతీస్తూ క్రీడా స్ఫూర్తిని నింపుకోవాలన్నారు ఈ క్రీడల ద్వారా శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని కావున విద్యార్థికి క్రీడలు ఎంతో అవసరం అని తెలిపారు

ఈ కార్యక్రమంలో. ఎంపీడీవో రాజేష్ బాబు జెడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సర్పంచ్ నల్లగొండ సృజన సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయకుమార్ రెడ్డి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటయ్య భోజనపు గోపి ఆనంగి రమణయ్య ఆనంగి రాజేష్ పల్లాల ప్రసాద్ రెడ్డి ఉంటా నరసింహులు అంకినపల్లి నరసింహారెడ్డి పల్లాల కొండారెడ్డి నల్లగొండ రాయుడు యాకశిరి భవాని గణపం రమేష్ రెడ్డి మద్దూరి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నీలం సంజీవరెడ్డి సూరం వినోద్ రెడ్డి రోడ్డ కొండయ్య బయ్యపురెడ్డి రెడ్డి విజయకృష్ణారెడ్డి. మిడదాలరాజారెడ్డి మద్దూరి బాలకృష్ణారెడ్డి పంచాయతీ ఈవో బి శ్రీనివాసరెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి షేక్ నజీర్ భాష మండాది గోవిందరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య ఉపాధ్యాయ బృందం పిడి ఎన్ ప్రభాకర్ రెడ్డి ఎం తిరుపాల్రెడ్డి పీఈటీలు రజనీ విలాషిని విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** అనుమసముద్రం పేట మండలంలో అన్ని సచివాలయ పరిధిలో ఆడుతా ఆంధ్రక్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు ఈ క్రీడా పోటీలలో 18 సం%శ్రీశ్రీ%, ఆ పైన వయస్సు గల వారు పాల్గొనవచ్చు. ఈ సందర్భంగా కబడ్డీ, క్రికెట్, ఖో ఖో, బాడ్మింటన్, వాలీబాల్ 5 రకాల పోటీలు ఉంటాయి. మండల కేంద్రంలో ఏఎస్ పేట బిట్ 1, ఏఎస్ పేట బిట్ 2, అనుమసముద్రం సచివాలయాలకు సంబందించి క్రికెట్ పోటీలు ఎం పి పి పద్మజా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జిలాని బాషా , వైస్సార్సీపీ మండల నాయకులు జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకరరెడ్డి మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా ఎంపీడీవో ఎం భాస్కర్ ఎం ఈఓ 2, డి సాయిప్రసాద్ ఏపీ ఓ నారాయణ, సచివాలయ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు అలాగే మండలంలోని అన్ని సచివాలయ ల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించారు గ్రామాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రామ రాజ్యమే లక్ష్యం కావాలి



**వింజమూరు మేజర్ న్యూస్** మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రామరాజ్యంగా వెలసిల్లాలని అందుకు తగినట్లుగా పాలకులు పరిపాలన చేయాలని ఉదయగిరి బిజెపి నాయకులు ముడుమాల రమేష్ రెడ్డి తెలిపారు వింజమూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులు సరిగా లేవని ప్రజలందరూ తమ తమ భావాలను మంచి మార్గాల్లో నడిపించకుండా చెడు మార్గాల వైపు పయనిస్తున్నారు రామరాజ్యం అంటే ప్రతి ఒక్కరూ కాపాడబడుతూ ప్రతి జీవి జంతు జాలాలు అన్నీ కూడా ప్రశాంతంగా జీవించేలా ఉండాలని అందరిని సమన్యాయంగా సమబావంగా చూసే విధంగా ఉండాలని తెలిపారు అలాగే మద్యపానం వల్ల సమాజం కలుషితమైపోతుందని ఆయన అన్నారు మద్య నిషేధం చేసినట్లయితే సమాజంలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండదని ఆయన అభిప్రాయపడ్డాడు కేవలం మద్యానికి బానిసై అనేక విధాలుగా తన ప్రవర్తన మార్చుకుని వివాదాలకు అవకాశం ఇస్తున్నట్లు ఉంటారన్నారు కావున సమాజంలో మద్యం వ్యభిచారం అసాంఘిక కార్యకలాపాలు లేకుండా విద్య వైద్యం న్యాయం అభివృద్ధి చెందినట్లయితే ఆ సమాజం తో పాటు రాష్ట్రం రామరాజ్యంగా వెలసిల్లుతుందని ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేశారు

# అట్టహాసంగా ఆడుదాం ఆంధ్రాపోటీలు ప్రారంభం.

**ఉదయగిరి మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు ఉదయగిరి మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోమంగళవారం అట్టహాసంగా ప్రారంభమైనాయి. ఈసందర్భంగా వెంగళరావునగర్ సచివాలయరిధిలోని గండిపాళెంగురుకుల పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలను మండలవైఎస్సార్సీన్ కన్వీసర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి, జడ్పీకో-ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు క్రీడానైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈపోటీలును మంగళవారం నుండి. ఫిబ్రవరి నెల 10వ తేదివరకు 47రోజులపాటు నిర్వహిస్తున్నారన్నారు. సవివాలయం నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ఈపోటీలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభ కనబర చేందుకు ఇదో మంచివేదిక లాంటిదన్నారు. పోటీలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం క్రీడాకిట్లు పంపిణీ చేశారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభిం చారు. క్రీడల పోటీలకు వసరమైన



ఏర్పాట్లు, భోజన సౌకర్యాలను వైస్ఎంపీపీ గుంటపల్లి, మాలకొడయ్య చౌదరి. కల్పించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్లు జి. కల్పన, ఎం. తిరుపతయ్య, తహశిల్దారు ఎస్.శ్రీనివాసుల రెడ్డి,ఎంఈవో టి.శ్రీనివాసులు, ఎంపి డివో డి.ఈశ్వరమ్మ, పంచాయితీ, రవి కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి , వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పుష్పరాజ్, నాయకులు ఎం. లక్ష్మయ్య, ఏ.వెంకటేశ్వర్లు, కరీం, మహ్మద్ ఖాజా, ఇ.రమణయ్య తది తరులు పాల్గొన్నారు.

# క్రీడా విజేతలకు అభినందనలు

**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఈనెల 19 నుండి 21వ తేది వరకు ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయస్థాయిలో మహానందిలో జరిగిన అంతర కళాశాలల మూడవదశక్రీడాపోటీల్లో స్థానిక మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొని క్రీడా ప్రతిభచూపిన విద్యార్థులను మంగళవారం కళాశాల్లో కళాశాల అసోసియేట్డన్.డాక్టర్ టి.గోపికృష్ణ సన్మానించి అభినందించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ 200మీటర్లలో పి.విష్ణు కాంస్య, లాంగ్ జంప్లో రజితపతకం సాధించిన పి. లక్ష్మణ 400 మీటర్ల పరుగుపందెంలో స్వర్ణపతకం సాదించిన ఏ. మణికంత, వి.శివరాజు, జి.పవన్ కుమార్,పి.విష్ణులను సన్మానించి సత్కరించారు పతకాలు రావడం సంతోషకరమన్నారు. ఈకార్య క్రమంలో కళాశాల విభాగాదిపతులు కిషన్ తే జ్, రమణ, శోభా రాణి, క్రాంతి కుమారి, రాజేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ఆణిముత్యాలు దేశస్థాయిలో పోవాలి : పోలంరెడ్డి



పెళ్లకూరు మేజర్ న్యూస్ :గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకోచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా గ్రామీణ ఆణిముత్యాలాంటి క్రీడాకారులు దేశస్థాయిలో పోవాలని మండలం పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు.సియం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంను మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఆయన వాలీబాల్ ఆడుతూ ప్రారంభించారు.అనంతరం ఎంపిడిఓ కె సురేష్ బాబు 13 సచివాలయ పరిధిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంను అయన తనిఖీ చేశారు.మరో రెండు రోజుల్లో గ్రామీణ స్థాయిలో కార్యక్రమం ఐపోతుందని మండల స్థాయిలో 29 న చెంబెడులో జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగిజితేంద్ర, అట్ల గోపాల్, శ్రీపురం మునిరాజ పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



వాకాడు మేజర్ న్యూస్ తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో 2024 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఆలయ ధర్మకర్త కొడవలూరు దామోదరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా దాతల దాతృత్వంతో ఆలయంలోని మూలమూర్తులు, ఉత్సవమూర్తుల చిత్రపటాలతో, చెన్నైలో నివాసముంటున్న బాలిరెడ్డిపాలెం గ్రామస్తుడు పొక్కాళి సతీష్ ఎంతో శ్రమకోర్చి 2024 ఆంగ్ల నూతన సంవత్సర కాలమానిని ఆకర్షణీయంగా సిద్ధం చేసినట్లు, ఈ సందర్భంగా దాతలకు, కృషి చేసిన సతీష్ కు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ చెన్నైలోని దాతల ధాతృత్వంతో క్యాలెండర్ ను కడు రమణీయంగా తీర్చిదిద్దినట్లు, త్వరలోనే గ్రామస్తులకు, చుట్టుపక్కల గ్రామాల వారికి ఈ క్యాలెండరును ఉచితంగా పంపిణీ చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మనోహర్ రెడ్డి, పెల్లేటి శ్రీనివాసులు రెడ్డి, శ్రీరామసేన అధ్యక్ష, కార్యదర్శులు కొడవలూరు హరీష్ రెడ్డి, పోలిపాటి శివకుమార్, తుమ్మ కిషోర్ బాబు, తుమ్మ రాజేష్ పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు వైసీపీ విముక్తి కోరుకుంటున్నారు



**- వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత**

**- జనసేన జిల్లా, నగర అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి , దుగ్గిశెట్టి సుజయ్ బాబు**

నెల్లూరు మేజర్ న్యూస్: మంగళవారం నెల్లూరు నగరంలోని 43, 44 డివిజన్ల పరిధిలోని పెద్ద బజార్, తదితర ప్రాంతాల్లో టీడీపీ డివిజన్ ఇంచార్జిలు , జనసేన డివిజన్ ఇంచార్జిల్ తో కలిసి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టబోయే టీడీపీ - జనసేన ప్రజా ప్రభుత్వానికి సంబంధించిన కరపత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చి ఉందన్నారు. వైసీపీ విముక్తి ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కొవిడ్ కంటే వైసీపీ మహమ్మారి ఆంధ్రప్రదేశ్ లో ప్రమాదకరంగా ఉందని దుయ్యబట్టారు. ఆడుదాం ఆంధ్రకు వైసీపీ ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టడం జరిగిందని , ఐదేళ్ల నుంచి ప్రజల జీవితాలతో ఈ వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటూనే ఉందని చురకలంటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం 42,43 క్లస్టర్ ఇంచార్జ్ జాఫర్ షరీఫ్, జిల్లా కార్యదర్శి షేక్ అలియా నగర ప్రధాన కార్యదర్శులు షేక్ కాంతర్ , కరీం , నగర డివిజన్ ఇంచార్జులు పవన్ యాదవ్ , అజయ్ శనివారపు , శ్రీకాంత్ , ఉదయ్ , బాలాజీ , పవన్ , డేవిడ్ , అజయ్ , సుల్తాన్ బాషా , ఆనంద్, రఫీ జనసేన - తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు , పాల్గొన్నారు.

# మన అందరి ఆట ఆడుదాం- ఆంధ్ర

**కోటలో ఆడుదాం- ఆంధ్ర క్రీడా వేడుకలను ప్రారంభించిన ఎంపీపీ దాసరి అంజమ్మ**

**గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యం : ఎంపిడిఓ భవాని**



కోట, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న మొట్టమొదటి స్పోర్ట్స్ టోర్నమెంట్ లో భాగంగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఆడుదాం - ఆంధ్ర వేడుకలను మంగళవారం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆడుదాం - ఆంధ్ర వేడుకలను ఎంపీపీ దాసరి అంజమ్మ, ఎంపీడీవో మారెళ్ళ భవాని ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య గ్రామీణ క్రీడాకారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో భవాని మాట్లాడుతూ ఆడుదాం- ఆంధ్ర క్రీడలు అందరూ పాల్గొని గొప్ప పండుగలాగా జరుపుకోవడం సంతోషకరం అన్నారు. ఈ క్రీడల ద్వారా వ్యాయామంతో పాటు మనిషి ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఆడుదాం ఆంధ్ర సంబరాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి ఉపయోగపడుతుందన్నారు.ఈ క్రీడలు సచివాలయ స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ,ఎంఈఓ మస్తానయ్య, పిఈటి వలి అహ్మద్,పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు ,వాలంటీర్లు ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ త్రుటిలో తప్పిన ప్రమాదం

ఉదయగిరి మేజర్ న్యూస్.పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం సమీపంలో ఆర్టీసీ అద్దె బస్సు, ఆటో ఢీకొని త్ర టిలో ప్రమాదం తప్పిన సంఘటన మంగళవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. పట్టణం నుంచి ఆటోలో పోలయ్య శివకృష్ణ గీతలు ఎస్టీ కాలనీలోని తమ నివాసానికి వెళుతున్నారు. అదే సమయంలో ఉదయగిరి నుంచి కావలికి వెళుతున్న బస్సు వెనుకవైపు నుంచి ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో గీతకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై ఇరువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సాయి దర్బార్ అద్దాల మందిరంలో శ్రీ అనఘాష్టమి వ్రతం.



నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్: నెల్లూరు నగరంలోని శ్రీ సాయి దర్బార్ అద్దాల మందిరం నందు 108 దంపతులతో శ్రీ అనఘాష్టమి వ్రతం జరిగింది. అనంతరం శ్రీ సాయి భరద్వాజ సత్సంగ బృందం ఆధ్వర్యంలో శ్రీ సాయి మాత అన్న ప్రసాద నిలయం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీ అనఘా దేవి, శ్రీ దత్తాత్రేయ స్వామి కృపాకటాక్షములు పొందారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వేదగిరి ఫణి శర్మ, గుట్టుపల్లి పవన్ కుమార్ శర్మ, ఉభయకర్తలు పుచ్చలపల్లి శ్రీరాములు రెడ్డి, లీలావతమ్మ, కంజర్ల భాస్కర్ శర్మ, భారతి, మధు సాయి, పాబోలు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతవరంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



చిల్లకూరు మేజర్ న్యూస్: చిల్లకూరు మండలం,చింతవరం గ్రామంలో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంను ఎం.పి.టి.సి పాలూరు మాధవి ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం అందరిలో క్రీడా స్ఫూర్తిని నింపుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు.క్రీడాకారులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శివ సుబ్రమణ్యం,క్రీడాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం.

విడవలూరు మేజర్ న్యూస్.క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరకద్రత్వం ఉంటుందని జడ్పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య అన్నారు మండలంలోని వరిని గ్రామములో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు గుర్తించి వారి ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందన్నారు అంతే కాకుండా వారి ప్రతిభను గుర్తించి బహుమతులు అందించడం కూడా జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారులు ఆరోగ్యం మెరుగుపడుతుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావేల మల్లికార్జున ఎంపీటీసీ భక్తవత్సలయ స్థానికులు వైఎస్ఆర్సిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు

# మానసిక ఉల్లాసం పెంపుకు క్రీడలు ఎంతో అవసరం ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్డిఓ సీనా నాయక్ మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల క్రీడాకారులను ప్రోత్సహించి అనంతరం వారి నైపుణ్యం గుర్తించి ధనికులతో సమానంగా తీర్చిదిద్దడం కొరకే రాష్ట్రంలో 41 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని గ్రామాలలో అందరూ ఉపయోగించి క్రీడల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు తెలిపారు. తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలలకు కళాశాలలకు మంచి పేరు తేవాలని వారికి హితబోధ చేశారు. అనంతరం క్రీడాకారులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. సరదాగా కాసేపు వాలీబాల్ క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు అధికారులు స్కూల్ యాజమాన్యం పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ శ్రీను ఆధ్వర్యంలో రంగా వర్ధంతి వేడుకలు.



**కావలి మేజర్ న్యూస్** కావలి పట్టణంలో ప్రతి సంవత్సరంలాగా ఈ సంవత్సరం కూడా వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి వేడుకలను కావలి కారునేషన్ రీడింగ్ రూములో ఘనంగా దేవరకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు నాయకులు మాట్లాడుతూ ప్రభాకర్ నాయుడు రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు లక్ష రూపాయలు ప్రకటించారు. కాపులు కాపు సోదరులు ఏకతాటిపై నిలబడాలని పిలుపునిచ్చారు. కాపు సోదరు రాజకీయంగా ఎదగాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. దేవరకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ, మహానాయకుడు వంగవీటి మోహనరంగా పేదల పెన్నిధి అని ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేతని ఆయన తెలిపారు. ఆయన ప్రజలకు చేసిన సేవలను మరొకసారి గుర్తు చేశారు. వంగవీటి మోహనరంగాను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ప్రజాసేవ చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ముసునూరు ఘటనలో చనిపోయిన కాపు సోదరులు గాయపడిన వారికి కాపు నాయకులు అంతా అండగా నిలబడి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ నాయుడు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, సమన వెంకటసుబ్బయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, శ్రీధర్ రామిశెట్టి కిషోర్, మారిశెట్టి రమేష్, చలపతిరావు, పగడాల శీను పాల్గొన్నారు.

# కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన-సిటీ ఎమ్మెల్యే అనిల్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 8వ డివిజన్ ముగ్గురాళ్ళ సందు, స్టోన్‌హౌస్‌పేట, అరుంధతీపాలెం, పరుచూరువారి వీధి ప్రాంతాలకు సంబంధించి రూ.1.00 కోటితో నిర్మిస్తున్న సి.సి. డ్రెయిన్లు, సి.సి. రోడ్లకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ నగర నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో సంక్షేమం అందిస్తూ, అభివృద్ధి చేస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొగళ్ళపల్లి కామాక్షీదేవి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కావలి రూరల్ సిఐ గా కాటూరి శ్రీనివాసరావు.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణం ప్రస్తుతం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేయుచున్న కాటూరి శ్రీనివాసులను సాధన బదిలీలపై కావలి రూరల్ స్టేషన్లో బదిలీనట్టు సమాచారం అయితే త్వరలోనే బాధ్యతలు చేపట్టినట్లు తెలిసింది ఈయన గతంలో కావలి వన్ టౌన్ పట్టణంలో పనిచేయుచు ఎన్నో సంచలమైన చోరీ కేసులు హత్య కేసులను చాకిచక్యంగా దుండగులు పట్టుకొని ప్రజలు మరియు అధికారుల మనల్ని పొందారు. ప్రజలతోనూ రాజకీయ నాయకులు సఖ్యత కలిగి అతి తక్కువ కాలంలో ఎంతో మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తిగా కావలి పట్టణ ప్రజలకు సుపరిచితులు.

## కావలి వన్ టౌన్ సిఐ గాఎం. రాజేష్ .



**కావలి మేజర్:కావలి న్యూస్** పట్టణంలో ఎన్నికల సందర్భంగా సాధారణ బదిలీల్లో భాగంగా కావలి రూరల్ స్టేషన్లో పనిచేయుచున్నఎం. రాజేష్ ను బదిలీపై కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. రూరల్ స్టేషన్లో పనిచేయుచున్న కాలంలో ఎక్కడ కూడా ప్రజలకు అసౌకర్యాలు కల్పించకుండా ప్రజలకు కక్ష దారులకు మధ్య సమయం చేసి, సంచలన హత్య, కేసులను చోరీ కేసులను ఛేదించి ఉన్నత అధికారులు మరియు ప్రజల మన్నన పొందిన వ్యక్తిగా ఉన్నారు. ఇటీవల ముసునూరులో జరిగిన దాడి కేసులో ముద్దాయిలను 24 గంటల్లో అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. కావలి ఒకటో పట్టణ స్టేషన్ కి బదిలీ అయ్యారు త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

## రెస్టారెంట్ ని ప్రారంభోత్సవం చేసిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం ముసునూరు దగ్గర ఈ మధ్యకాలమని రెస్టారెంట్ ని అన్ని విధాల ప్రయాణికులకు ఇష్టకరమైన రుచికరమైన వంటకాలు అందిస్తు ఆహ్లాదకరమైన వాతావరణంలో బ్లూ మూన్ రెస్టారెంట్ మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం అక్కడ ప్రయాణికులకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను అక్కడి ప్రదేశాలను ప్రయాణికులకు ఏ విధంగా సౌకర్యంగా ఉంటాయో అడిగి తెలుసుకున్నారు.

## పసుపులేటి కి సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆశీస్సులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో పసుపులేటి సుధాకర్ కార్యాలయంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా పురోహిత సంఘ అధ్యక్షులు తెలంగాణ బ్రాహ్మణ సంఘరాష్ట్ర నేత జంగాసుబ్రహ్మణ్యం శాస్త్రి కలిసి శబరిమల స్వామి ప్రసాదం అందజేశారు. అనంతరం పసుపులేటిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు సాధించాలని సంఘ సభ్యులు ఆశీస్సులు అందించారు. అనంతరం భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాలకు ఉన్నత గౌరవం ఇచ్చే సుధాకర్ కు కావలిలోతనకు ఉన్నబంధం తెలిపేందుకు బ్రాహ్మణ సమాజం కూడా మద్దతు ఇచ్చేలా సహకారం అందిస్తామని సుబ్రహ్మణ్య శాస్త్రి తెలిపారు. అనంతరం కావలి నియోజకవర్గం సంబంధించిన బ్రాహ్మణ ,అర్చకులు అందర్నీ ఏకం చేసి మద్దతు ఇచ్చే అందుకు ఇక్కడి వారి సహకారం కూడా తీసుకుంటామని తెలిపారు.

## మాకాని వెంకట్రావుకు నివాళులర్పించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం ఒకటో వార్డు మద్దూరుపాడు గ్రామంలో మాకాని వెంకట్రావు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతికఖాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. అనంతరం నెంబర్ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.